ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

బడి భయం

- కింద పడుతున్న స్లాబ్ పెచ్చులు
- వర్షం పడితే పాఠశాల ఆవరణంతా నీరు
- రామాలయానికి తరచూ విద్యార్థుల తరలింపు
- ఇదీ వీరభద్రపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుస్థితి
- మంత్రి ముత్యాల నాయుడు నియోకవర్గంలోనే ఈ పరిస్థితి



పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, చీడికాడ విలేకరి

ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దామని ప్రభుత్వం చెబుతున్న మాటల్లోని డొల్లతనం తెలుసుకోవాలంటే జిల్లాలోని చీడికాడ మండలం వీరభద్రపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను చూడాల్సిందే. జగన్ మామ... వీరభద్రపేట పాఠశాలలను బాగుచేస్తాడని నాడు-నేడు తొలి దశలో అక్కడి విద్యార్థులు ఆశపడ్డారు. తుదకు రెండో దశ నాడు-నేడులో కూడా ఈ పాఠశాల మరమ్మతులు చేపట్టకపోవడంతో వారంతా తీవ్ర నిరాశ చెందారు. వర్షం పడితే పిల్లలు కూర్చోడానికి భయపడేంత శిథిలావస్థలో పాఠశాల భవనం వుంది. వర్షం పడితే పాఠశాల వదిలి పక్కనున్న రామాలయంలోకి విద్యార్థులు వెళ్లాల్సి వస్తోంది. పెద్ద వర్షానికి పాఠశాల ఆవరణలో నీరు చేరుతోంది. వరండాలో పెచ్చులు పడిపోవడంతో మూడు, నాలుగు, ఐదు తరగతులను ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. ఒక్కో తరగతిని వేర్వేరుగా కూర్చోబెట్టడానికి అనువుగా పాఠశాల భవనం లేకపోవడంతో ఒకటి, రెండు తరగతులను ఒక గదిలోనూ, మూడు, నాలుగు, ఐదు తరగతులను ఒక గదిలోనూ కూర్చోబెడుతున్నారు. ఒకటి, రెండు తరగతుల పిల్లలు కూర్చొంటున్న గదిలో గోడ పెచ్చులు కిందపడుతున్నాయి. మూడు, నాలుగు, ఐదు తరగతుల పిల్లలు కూర్చొంటున్న భవనం స్లాబ్ పెచ్చులు కిందపడ్డంతో పిల్లలు భయంభయంతో వుంటున్నారు.

నాడు-నేడు తొలి దశలో దాదాపు రూ.150 కోట్లు వ్యయంతో 598 పాఠశాలలను, రెండో దశలో రూ.256 కోట్లతో 605 పాఠశాలలను తీర్చిదిద్దిన ప్రభుత్వం చీడికాడ మండలానికి చివరన వున్న వీరభద్రపేట ప్రాథమిక పాఠశాలను మాత్రం విస్మరించింది. ఈ పాఠశాలలో మిగతా 2లో..

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

సమీక్షా సమావేశంలో కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జిల్లాలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లాలోని జగనన్న కాలనీ లే-అవుట్‌ల ఇళ్ల నిర్మాణంపై వెబెక్స్ ద్వారా జిల్లాలోని ఎస్ఇలు, డిఇలు, ఎఇలు, జివిఎంసి అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఒలు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లే అవుట్లలో సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమీక్షలో పాల్గొన్న అధికారులను ఆదేశించారు. బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గహాలన్నింటినీ బేస్మెంట్ స్థాయికి తీసుకురావాలన్నారు. బేస్మెంట్ లెవెల్ అంతకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్న గహాలన్నింటినీ రూఫ్ కాస్టింగ్ స్థాయికి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి స్టేజీ అప్డేషన్ చేయాలన్నారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికీ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్‌లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలన్నారు. లేబర్ సమస్య లేకుండా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. కాలనీల ఆర్చ్‌ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేజ్ అప్డేట్ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు. నిర్మాణ సమయంలో కాలనీల్లో కరెంట్ కొరత లేకుండా చూడాలని ఇపిడిసిఎల్ ఎస్ఇని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి పనిచేయాలన్నారు. సమావేశంలో జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, విఎంఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

వార్త 3లో..

యువకుని సాహసంతో పట్టుబడ్డ దొంగలు

వార్త 3లో..

నేడు సిపిగా రవిశంకర్ బాధ్యతల స్వీకరణ

వార్త 2లో..

ఎంవిపి కాలనీలో చేపట్టిన దీక్షలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, నాగ జగదీష్ తదితరులు

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ..

ఎక్కడికక్కడ టిడిపి దీక్షలు

విశాఖలో పలువురు అరెస్టు

వార్త 7లో..

ఐటి వెలిగేనా..

- విశాఖలో అపార అవకాశాలున్నా ప్రణాళికలేవీ ?
- ఇన్ఫోసిస్ కార్యకలాపాలు ఇంకెప్పుడు ?
- కలగానే మిగిలిన ఎస్‌టిపిఎల్ ఏర్పాటు

ఇన్ఫోసిస్ అధికారులతో సుబ్బారెడ్డి, అమర్‌నాథ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర విభజన తర్వాత 'ఐటి క్యాపిటల్‌గా విశాఖ' అన్న ప్రచారం జోరుగా సాగిన సంగతి తెలిసిందే. అయితే అందుకు తగ్గట్టుగా సంస్థలను నెలకొల్పడం గత ప్రభుత్వం నుంచి నేటి వైసిపి ప్రభుత్వం వరకూ జరగలేదనే చెప్పాలి. విశాఖ నగర పరిధిలోగల మధురవాడ, రుషికొండ హిల్స్‌పై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలు సుమారు 80 వరకూ పనిచేస్తున్నాయి. కొత్త పరిశ్రమల కోసం సరైన ప్రణాళికల్లేక నిరుద్యోగ యువత, ఇంజినీరింగ్ యువతీ, యువకులు ఉద్యోగాల కోసం నేటికీ ఎదురు చూస్తున్నారు. అయితే సంస్థలు ఎన్ని వచ్చినా దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ రాకపైనే అందరి దృష్టి ఉంది. బెంగళూరు, హైదరాబాద్‌ల్లో పనిచేస్తున్న ఐటి ఉద్యోగుల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వెళ్లినవారున్నారు. అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని ఇన్ఫోసిస్ కార్యకలాపాల కోసం ఆ సంస్థ విశాఖను మెయిన్ సెంటర్‌గా ఎంపిక చేసుకున్న విషయం తెలిసిందే. దేశంలోని 10 స్టార్టప్ నగరాల్లో విశాఖ కూడా ఉండడంతో ఇక్కడ రూ.40 కోట్ల పెట్టుబడితో హెచ్ఎస్‌బిసి పక్కనగల ఖాళీ స్థలంలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఎల్) ఏర్పాటు చేస్తామంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో విశాఖకు ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు. విశాఖ నగరంలో ఐటి ప్రమోషన్ ఈవెంట్ - 2022లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఆ ఏడాది డిసెంబర్‌లోగా అది ఏర్పాటు కావాలి. 2023 సెప్టెంబరు పచ్చేసినా ఆచరణ కానరావడం లేదు. మరోవైపు ప్రపంచం వైపు చూస్తే గ్లోబల్ ఐటి సంస్థలు ఉద్యోగులకు ఉద్వాసనలు పలుకుతూనే ఉన్నాయి. 2008 నాటి ఆర్థిక సంక్షోభ ప్రకంపనలు అక్కడక్కడా కనిపిస్తునే ఉన్నాయి. అంతేగాక ఏదైనా ఒక ఐటి సంస్థ ప్రొడక్ట్‌ను అభివృద్ధి చేస్తే దాని సర్టిఫికేషన్ కోసం అహ్మదాబాద్, పూణె వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఎపిలో ఆ సర్టిఫికేషన్ రీసెర్చి సెంటర్లు తిరుపతి, విశాఖలో ఏర్పాటు చేస్తామంటూ 2014లో బిజెపి ఇచ్చిన హామీ మూటగట్టి గట్టువతల పడేసింది ఆ పార్టీ.

విశాఖలో 120 సంస్థలు

విశాఖ నగరంలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

బడి భయం

ఒకటి నుంచి ఐదు తరగతుల పిల్లలు 25 మంది వున్నారు. పాఠశాల భవనం భయంకరంగా వుండడంతో మూడో తరగతి చదువుతున్న కొల్లి లోహిత్, వంటాకుల రోష్ణిని తల్లిదండ్రులు ఆరు కిలోమీటర్ల దూరంలోని మాడుగుల ప్రయివేటు పాఠశాలకు పంపిస్తున్నారు. స్థానిక పాఠశాలకు మరమ్మతులు చేపట్టకపోతే వచ్చే ఏడాది మరికొంతమంది పిల్లలను ప్రయివేటు పాఠశాలకు పంపించాలన్న ఆలోచనలో తల్లిదండ్రులున్నారు. ఇక్కడ ఉపాధి హామీ నిధులతో పాఠశాల ప్రహరీ నిర్మించి, పిల్లలు కూర్చొనే పాఠశాల భవన మరమ్మతులు విస్మరించారు. వర్షానికి స్లాబ్ పెచ్చు గౌనుపై పడినప్పటి నుంచి స్కూల్‌కు రావాలంటే భయమేస్తోందని మూడో తరగతి విద్యార్థి సబ్బవరపు జ్యోష్ణ 'ప్రజాశక్తి' ముందు వాపోయింది. పాఠశాల మరమ్మతుల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. పేద పిల్లలకు పెద్ద దిక్కుగా వున్న ఈ పాఠశాలకు మరమ్మతులు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం. ఈ పాఠశాల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు నియోజకవర్గ పరిధిలో వుంది. సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు తెలిపారు.

పెచ్చులు పడిపోతున్నాయి

స్కూల్ బాగోలేదు. పెచ్చులు పడిపోతున్నాయి. వర్షమొస్తే కారిపోతోంది. తడిసిపోతున్నాం. వర్షం వచ్చినప్పుడు రామాలయంలో క్లాసులు పెడుతున్నారు.

కక్కల జాహ్నవి, నాలుగో తరగతి

బడంటే భయమేస్తోంది

వర్షమొస్తే పెచ్చులూడి పడిపోతున్నాయి. కారిపోవడంతో పుస్తకాలు తడిసిపోతున్నాయి. రోజుకు ఏదో ఒక చోట పెచ్చు పడిపోతోంది. బడి అంటే భయమేస్తుందిగానీ.. చదువుపోతుందని స్కూల్‌కు వస్తున్నాం. వేరే చోటకు వెళ్లిపోవాలనిపిస్తోంది. ఆరు నుంచి హాస్టల్‌కు వెళ్లిపోవాలనుకుంటున్నాను. బడి బాగుచేయాలి.

బోగం చరణ్, ఐదో తరగతి

ఐటి వెలిగేనా !

సుమారు 120 సంస్థలు సిరిపురం, సత్యం జంక్షన్, దసపల్లా, వివిపి రోడ్డు, రుషికొండల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇవన్నీ కలిసి రూ.2500 కోట్ల టర్నోవర్‌ను ఏటా సాధిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం విశాఖను రాజధాని చేస్తున్నట్లు ప్రకటించాక కూడా పెద్దగా పెరిగిన సంస్థలేమీ లేవు. తాజాగా రుషికొండ హిల్ -2పై ఇన్ఫోసిస్ త్వరలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు బుధవారం సాయంత్రం ఆ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి ప్రకటించారు. గత తెలుగుదేశం హయాంలో కూడా విశాఖలో ఐటి రంగానికి పెద్ద పీటవేస్తామని చంద్రబాబు పలుమార్లు ప్రకటించి ఇలానే బోల్తాకొట్టించారు. పలు ఐటి సంస్థలను విజయవాడ, మంగళగిరికి మళ్లించారన్న విమర్శలు ఐటి రంగ నిపుణుల నుంచి ఉండనే ఉన్నాయి. మరోవైపు బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు విశాఖ కేంద్రంగా ఐటి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటూ సాగిస్తున్న ప్రచారం అంతా ఇంతా కాదు. కేంద్ర సర్కారు నుంచి జరగాల్సిన ఎస్‌టిపిఎల్ క్లియరెన్స్ కూడా జివిఎల్ తేలేకపోయారు. నిరుద్యోగులు మాత్రం విశాఖ ఐటి రంగం ముందుకెళ్తుందా ? వెనక్కి పోతుందా ? అన్న ఆందోళనలో పడ్డారు. ఇన్ఫోసిస్ అయినా పని ప్రారంభిస్తే ఊరట కలుగుతుందంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇన్ఫోసిస్ అధికారులతో సుబ్బారెడ్డి, అమర్‌నాథ్ భేటీ

ఎంవిపి.కాలనీ : ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ అధికారులు బుధవారం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఐటి సెజ్ హిల్ నెంబర్ 2లో మూడు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్న ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రాంగణాన్ని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరిశీలించారు. వీరితోపాటు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన మౌలిక సదుపాయాల విభాగం వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ నీలాద్రి ప్రసాద్ మిశ్రా, మౌలిక సదుపాయాల అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ దేశాయ్, మౌలిక సదుపాయాల రీజినల్ హెడ్ కులకర్ణి, జయచంద్రన్, వెంకటేష్ తదితరులు కార్యాలయ భవన పరిశీలనలో పాల్గొన్నారు.

కిన్లీ వైజాగ్ బే మారథాన్ టీ షర్ట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కిన్లీ వైజాగ్ బే మారథాన్ ఎడిషన్ 6 ఈవెంట్ టీ షర్ట్‌ను బుధవారం నగరంలోని లాసన్స్ బే కాలనీలో విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ పొల్లాక్స్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ సందీప్ చిత్రతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సందీప్ చిత్ర మాట్లాడుతూ ఈ నెల 24న జరుగనున్న మారథాన్ ఆలోచింప జేస్తుందన్నారు. పది వేల మంది పాల్గొనే అవకాశముందని తెలిపారు. హాఫ్ మారథాన్, 10కె రన్, 5కె రన్, 3కె రన్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. మరింత సమాచారం కోసం www.vizagbaymarathon.in వెబ్‌సైట్‌ను చూడాలని కోరారు.

టీ షర్ట్ ఆవిష్కరణలో ఎంపీ ఎంవివి

నేడు సిపిగా రవిశంకర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -

ఎంవిపి.కాలనీ : విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా ఇటీవల నియమితులైన 1994 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఎ.రవిశంకర్ బుధవారం సాయంత్రం విశాఖకు చేరుకున్నారు. ఆయన గురువారం ఉదయం 11 గంటలకు నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన గతంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్‌కు అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసి బదిలీపై విశాఖకు వచ్చారు. ఇప్పటి వరకూ పోలీస్ కమిషనర్ విధులు నిర్వహిస్తున్న 2005 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన సిఎం త్రివిక్రమ్ వర్మ ఐజిగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు విభాగానికి బదిలీపై వెళ్లనున్నారు.

SUIT SUMMON

మహారాజశ్రీ కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A..No. 546/2022
ఎల్లాజోస్యుల ఉషారాణి ...వాది
షేక్ శంసుద్దిన్ ...ప్రతివాది

To,
షేక్ శంసుద్దిన్, తండ్రి షేక్ మదీనా సాహెబ్, డో.నెం. 44-1-32, కైలాసపురం రోడ్, లక్ష్మీనారాయణపురం, శాలిగ్రామపురం, విశాఖపట్నం-24.

HEARING DATE: 04.10.2023

దావా పరిహారం నిమిత్తం (ప్లెయింట్ కాపీ జతపరచడమైనది) మీమీద పైన వివరించిన వ్యాజ్యం వాది తెప్పించినందువల్ల సదరు దావాకు ప్రత్యుత్తరం చెప్పగా అందువలన 2023 సంవత్సరం అక్టోబర్ నెల 04వ తారీఖున ఉదయం 10.00 గంటలకు స్వతహాగా లేక సరిఅయిన భోగట్టా ఇవ్వబడిన వకీలు గారి ద్వారాగా గాని లేకా సరిఅయిన ఏజెంట్ మూలముగా ఈ కోర్టులో హాజరయ్యేటట్లు యిందువల్ల మీకు ఆజ్ఞాపించడమైనది. మీ ప్రతివాదమునకు ఆధారముగా ఉద్దేశించియుండే దస్తావేజులన్నింటినీ నీ యొక్క స్టేట్మెంట్‌తో సహా ఆ రోజు హాజరు పర్చుటకు మీకు ఉత్తర్వు చేయబడినది. పైన చెప్పబడిన దినమునందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును విమర్శన చేసి తీర్మానించుటమగునని మీరు తెలుసుకోవలసినది.

ఇట్లు.. **G.P.LATHA,** Advocate
Kothavalasa,Vizianagaram Dist.
Cell: 9963891253

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 331 / 2022

బిట్వీన్:
చొప్పా కనకరాజు . . . వాది
అండ్:
అల్లూరి వెంకట నర్సింహారాజు . . . ప్రతివాది

టు:
అల్లూరి వెంకట నర్సింహారాజు, తండ్రి లేటు రామరాజు, హిందూ, వయసు 52 సం॥లు, డో.నెం. 31-45-12/8, ప్లాట్‌నెం. 404, ద్వారకానివాస్, మాతృశ్రీనగర్, ఫేజ్-3, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **18-9-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 గం॥లకు** మీరు స్వయంగా గాని లేక తరపు లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

బి.వి.రమణ
అడ్వకేట్, సబ్బవరం

మహారాజశ్రీ అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.1/2022 in O.S.152/2010

బిట్వీన్:
కాండ్రేగుల నాగ వెంకట రామేశ్వరరావు . . . D.Hr.
అండ్:
కాకరాపల్లి ఉమశ్రీనివాసరావు . . . J.Dr.

నోటీసు

టు:
కాకరాపల్లి ఉమశ్రీనివాసరావు, తండ్రి సూర్యనారాయణ, హిందూ, వయసు 52 సం॥లు, నివాసం రోడ్‌నెం.5 G1, సాయిక్రిష్ణటవర్స్, జె.ఆర్.నగర్, వెంకోజీపాలెం, విశాఖపట్నం.

పై నెంబరు E.P.లో కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **9-10-2023** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 గం॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపు లాయరుగారి ద్వారా గాని పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు పై నెంబరు E.P. తీర్మానించబడును.

ఎం.వి.రెడ్డినాయుడు
అడ్వకేట్, అనకాపల్లి

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 198/2021 in O.S.152/2021

Between :
Malla Ramjee .....Petitioner/Plaintiff
And:
1) Nara Usha Sree
2) Nara Yashunavi (Minor)
3) Nara Sreevi (Minor)
(2nd and 3rd defendants being minors, rep. by their mother and natural guardian i.e. 1st Defendant herein)
....Repondents/Defendants

NOTICE

To,
R-1: Nara Usha Sree,
W/o. late Nara Viswanath, Hindu, Female, aged 37 years,
R/at D.No.10-1-8/43, Flat No. 802, 7th Floor, M.V.V. Royal Palace, Kailasametta, Waltir Uplands, Visakhapatnam-03.
R-2: Nara Yashunavi (Minor),
D/o. late Viswanath, Hindu, Female, aged 14 years, Rest-do-
R-3: Nara Sreevi (Minor),
D/o. late Viswanath, Hindu, Female, aged 4 years, Rest-do-

Whereas the above petitioner had filed the above petition I.A.198/2021 in O.S.152/2021 against you for the reliefs mentioned therein. whereas, it is found to the satisfaction of Hon'ble Court that you have been evading consistently, the receipt of summons/notice in the above proceedings. Hence the Hon'ble Court was pleased to direct substituted service of summons by way of paper publication. Take notice that in the above proceeding you are hereby directed to appear before the Hon'ble IV Addl. District Judge, at Visakhapatnam on **03-10-2023 at 10:30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

YNS LAW CHAMBERS
Y.N. SRINIVAS & Y. SRI LAKSHMI
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.152/2021

Between :
Malla Ramjee ....Plaintiff
And:
1) Nara Usha Sree
2) Nara Yashunavi (Minor)
3) Nara Sreevi (Minor)
(2nd and 3rd defendants being minors, rep. by their mother and natural guardian i.e. 1st Defendant herein)
....Defendants

SUMMONS

To,
D-1: Nara Usha Sree,
W/o. late Nara Viswanath, Hindu, Female, aged 37 years,
R/at D.No.10-1-8/43, Flat No. 802, 7th Floor, M.V.V. Royal Palace, Kailasametta, Waltir Uplands, Visakhapatnam-03.
D-2: Nara Yashunavi (Minor),
D/o. late Viswanath, Hindu, Female, aged 14 years, Rest-do-
D-3: Nara Sreevi (Minor),
D/o. late Viswanath, Hindu, Female, aged 4 years, Rest-do-

Whereas the above plaintiff had filed the above suit O.S.152/2021 against you for the reliefs mentioned therein. whereas, it is found to the satisfaction of Hon'ble Court that you have been evading consistently, the receipt of summons/notice in the above proceedings. Hence the Hon'ble Court was pleased to direct substituted service of summons by way of paper publication. Take notice that in the above proceeding you are hereby directed to appear before the Hon'ble IV Addl. District Judge, at Visakhapatnam on **03-10-2023 at 10:30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

YNS LAW CHAMBERS
Y.N. SRINIVAS & Y. SRI LAKSHMI
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum Mahila Court AT: VISAKHAPATNAM
I.A. 238/2022 in O.S. 374/2014

Between:
Smt. Anga Madhuri
...Petitioner/Plaintiff
And:
Sri Anga Sudhakar and another
...Respondents/Defendants

NOTICE

To,
R-1: **Sri Anga Sudhakar,**
S/o. Atchutha Rao, Hindu, aged about 44 years,
R/at D.No.12-14-17, Prakasharao Peta, Maharanipeta, Visakhapatnam.
R-2: **Smt. Anga Venkata Lakshmi @ Lakshmi,** W/o. Sudhakar, Hindu, aged about 35 years,
R/at D.No.12-14-17, Prakasharao Peta, Maharanipeta, Visakhapatnam.

Please take notice that the above named petitioner has instituted the above I.A. against you and the matter stands posted to **27-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
ANURADHA PAPPU
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1982/2022

Between :
STATE BANK OF INDIA,
SME Centre Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Navya Kirana & Generals,
Rep. by its Proprietor:
Sri Banda Babu Rao & Another
...Defendants

SUMMONS

To,
D-1: M/s. Navya Kirana & Generals,
Rep. by its Proprietor:
Sri Banda Babu Rao,
Unit # 55-8-33/27, Opp. MMTC, 1st Lane,Seethammadhara, Visakhapatnam-530016.
D-2: Sri Banda Babu Rao,
S/o. Suryanarayana, Hindu, aged 48 years, Proprietor of M/s. Navya Kirana & Generals, R/at D.No.20-67, Durga Nagar, HB Colony, Near Eastern Power Station, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **04-12-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-12-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.31/2023 in O.S.3/2019

Between:
Sri Pilla Narasimha Patrudu,
Rep. by his General power of Attorney holder Pilla Rama Siva Nageswara Rao Patrudu ...Petitioner/Plaintiff
And:
Majji Sanyasayya Patrudu and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 7 to 9/Proposed Defendants 7 to 9:

R-7: Smt. Pilla Ramani,
W/o late Pilla Appala Narasaiah patrudu, Hindu, aged about 50 years,
R/at Flat No G-1, B.H.P.V. Colony, Sujata Nagar, Pendurthi, Visakhapatnam District -531173
R-8: Pilla Avinash,
S/o. late Appala Narasaiah Patrudu, Hindu, aged 28 years, Rest-do-
R-9: Smt Majji Mrudula,
D/o late Pilla Appala Narasaiah Patrudu, Hindu, aged 30 years, Rest-do-

Please take notice that the above petition, I.A.31/2023 is filed to condone the delay 26 days in filing the application to implead you as the legal representative of deceased 4th Defendant i.e. Pilla Appala Narasiah Partrudu and the same stands posted to **06-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **06-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M.V.S. NARAYANA
Advocate, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.28/2023 in O.S.3/2019

Between:
Sri Pilla Narasimha Patrudu,
Rep. by his General power of Attorney Hodler Pilla Rama Siva Nageswara Rao Patrudu ...Petitioner/Plaintiff
And:
Majji Sanyasayya Patrudu and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 7 to 9/Proposed Defendants 7 to 9:

R-7: Smt. Pilla Ramani,
W/o late Pilla Appala Narasaiah patrudu, Hindu, aged about 50 years,
R/at Flat No G-1, B.H.P.V. Colony, Sujata Nagar, Pendurthi, Visakhapatnam District -531173
R-8: Pilla Avinash,
S/o. late Appala Narasaiah Patrudu, Hindu, aged 28 years, Rest-do-
R-9: Smt Majji Mrudula,
D/o late Pilla Appala Narasaiah Patrudu, Hindu, aged 30 years, Rest-do-

Please take notice that the above petition, I.A.28/2023 is filed to implead you as the legal representatives of deceased 4th Defendant i.e. Pilla Appala Narasiah Partrudu and the same stands posted to **06-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **06-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M.V.S. NARAYANA
Advocate, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.33/2023 in O.S.3/2019

Between:
Sri Pilla Narasimha Patrudu,
Rep. by his General power of Attorney holder Pilla Rama Siva Nageswara Rao Patrudu ...Petitioner/Plaintiff
And:
Majji Sanyasayya Patrudu and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 7 to 9/Proposed Defendants 7 to 9:

R-7: Smt. Pilla Ramani,
W/o late Pilla Appala Narasaiah patrudu, Hindu, aged about 50 years,
R/at Flat No G-1, B.H.P.V. Colony, Sujata Nagar, Pendurthi, Visakhapatnam District -531173
R-8: Pilla Avinash,
S/o. late Appala Narasaiah Patrudu, Hindu, aged 28 years, Rest-do-
R-9: Smt Majji Mrudula,
D/o late Pilla Appala Narasaiah Patrudu, Hindu, aged 30 years, Rest-do-

Please take notice that the above petition, I.A.33/2023 filed to set aside the abatement of suit against the deceased 4th Defendant and to implead you as the legal representatives of deceased 4th defendant i.e. Pilla Appala Narasiah Partrudu and the same stands posted to **06-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **06-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M.V.S. NARAYANA
Advocate, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1698/2022

Between:
INDIAN OVERSEAS BANK,
Pedawaltair Branch,
Visakhapatnam, Rep. by its Senior Manager ...Plaintiff
And:
M/s. New Look, Rep. by its Proprietrix Mrs. Guttu Hemavathi & another
...Defendants

SUMMONS

To,
D-1: M/s. New Look,
Rep. by its Proprietrix
Mrs. Guttu Hemavathi, W/o. G. Sridhar, MIG-12, Sector-12, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam-530017.
D-2: Mrs. Guttu Hemavathi,
W/o. G. Sridhar, Proprietrix of M/s. New Look, Hindu, aged 44 years, R/at. D.No.4-58-5/1, Lawsons Bay Colony, Near Gowtham School, Visakhapatnam-530017.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU,
S. VARALAKSHMI
Advocates, Visakhapatnam.

ప్రజాశక్తి
గురువారం 14 సెప్టెంబర్ 2023

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యాన ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జడ్‌పిటిసి సభ్యులు కోరాడ వెంకట్రావు, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి ప్రారంభించారు. మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో ఆనందపురం, గొట్టిపల్లి, బోని, సిర్లపాలెం, గిడిజాల, సొంత్యాం, గండిగుండం, రామవరం, వెల్లంకి, బోయపాలెం, తర్లువాడ, ప్రైవేటు పాఠశాల న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటిరోజు బాలురు ఆటల పోటీలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నికాయిట్, యోగ, అట్లాంటిక్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, మండల ఉపాధ్యక్షుడు పాండ్రంకి శ్రీను, పాఠశాల కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు, నాయకులు పాండ్రంకి అప్పారావు, చందక సూరిబాబు, బి.రమణమ్మ, బంటుబిల్లి, అప్పలస్వామి, కొట్యాడ రమాదేవి, శినగం పెద్ద రామారావు, చిన రామారావు, చందక అప్పలస్వామి, కొట్టియాడ సత్యమూర్తి, కోరాడ అప్పలస్వామినాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టివలస పాఠశాలలో...

తగరపువలస : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన చిట్టివలస జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో రెండ్రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎంఇఒ ఎం.శివరాణి, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పొట్నూరు మురళీ మోహనరావుతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. జివిఎంసి ఒకటో జోన్, మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలు సుమారు 400 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ రోజామణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కె.సతీష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల ఇంఛార్జి సిహెచ్.వెంకటరెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టివలస పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు

పోటీలకు నిధులేవీ?

దాతల సహకారంతో నిర్వహణ

ఆనందపురం: మండల స్థాయి ఆటల పోటీలను అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా అందుకు తగ్గ నిధులు మాత్రం విడుదలచేయలేదు. ఆ భారాన్ని ఉపాధ్యాయులపై మోపింది. దీంతో ఉపాధ్యాయులు స్థానిక నాయకుల, శ్రేయోభిలాషుల ఆర్థిక సహాయం కోరారు. వచ్చిన నిధులతో క్రీడా పోటీలను అనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. మండలంలోని 11 హైస్కూళ్లు, పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆటలు పోటీలను నిర్వహించాల్సి ఉంది. క్రీడాకారులకు కావలసిన కనీస వస్తువులు కూడా ప్రభుత్వం కల్పించలేదు. వాటికి కూడా స్థానిక నాయకులపైనే ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. తర్లువాడ మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపిపి, పాండ్రంకి శ్రీను, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, ఉప సర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, ఎంపిటిసి సభ్యులు బంటుబిల్లి అప్పలస్వామి, కొట్యాడ రమాదేవి, నాయకులు శినగం పెద్ద రామారావు, చిన్న రామారావు, చందక అప్పలస్వామి, కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పాండ్రంకి అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు, మరికొంతమంది దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మంచినీటి సదుపాయాలు కల్పించారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలకు భోజనాలను శినగం రామారావు, మరికొంతమంది కలిసి ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించడంతోపాటు నిర్వహణకు నిధులు కేటాయించి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

బంగారు దుకాణంలో చోరీ

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారు దుకాణంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. నేర విభాగపు సిఐ రమేష్ కథనం ప్రకారం... మధురవాడ కూడలి వద్ద ఉన్న నీలిమ జ్యూయలరీ షాపును మంగళవారం రాత్రి దుకాణ యజమాని ఎప్పటిలాగానే మూసుకొని ఇంటికి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం దుకాణం తెరిచేందుకు వచ్చేసరికి షట్టర్ తొలగించి ఉంది. దీంతో పిఎం.పాలెం పోలీసులకు దుకాణ యజమాని కె.శుభచారి ఫిర్యాదు చేశారు. సుమారు కేజీ వెండి వస్తువులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. నేరవిభాగపు ఎస్ఐ రంబ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాలుడు ఆత్మహత్యాయత్నం

- అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇంట్లో తల్లిదండ్రులతో ఏర్పడ్డ చిన్నపాటి గొడవతో మనస్తాపానికి గురైన 13 ఏళ్ల బాలుడు స్థానిక సముద్రంలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న బీచ్ మొబైల్ ఎఆర్ ఎస్ఐ ఈశ్వరరావు, డ్రైవర్ శేషు ఈ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... విజయనగరం ప్రదీప్‌నగర్‌కు చెందిన కెవి.శివసాయి రోహిత్ (13) ఇంట్లో తల్లి దండ్రులతో గొడవపడ్డాడు. ఇంటి నుంచి బయటకు వచ్చిన బాలుడు రోడ్డుపై వెళ్తున్న ద్విచక్రవాహనదారులను లిఫ్ట్ అడుగుతూ బుధవారం ఉదయం సుమారు 10 గంటలకు భీమిలి బీచ్‌కు చేరుకున్నాడు. బీచ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా బీచ్ మొబైల్ ఎఆర్ ఎస్ఐ జి.ఈశ్వరరావు, డ్రైవర్ శేషు పట్టుకొని ప్రశ్నించారు. వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పోలీస్ స్టేషన్‌లో బాలునికి సిఐ డి.రమేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. తండ్రి భరద్వాజకు, బాలుడ్ని అప్పగించారు. దీంతో పోలీసులకు బాలుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఇంటింటా ఓటరు సర్వే తదితర అంశాలపై భీమిలి ఆర్‌డిఒ, ఓటరు నమోదు అధికారి ఎస్.భాస్కరరెడ్డి తన కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి నుంచి అల్లిపిల్లి నరసింగరావు, జి మధునాయుడు, జనసేన నుంచి బివి.కృష్ణయ్య, ఎన్.నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి- యంత్రాంగం

ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్, సీడ్ మొబైల్ ఐసిటిసి ఆధ్వర్యాన బోని, చిట్టివలస గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ, హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ గర్భిణులు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 44 మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌టి కిషోర్‌కుమార్, లింక్ వర్కర్ ఎం.జ్యోతి, ఆరోగ్యసిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తగరపువలస : ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాలతో చిట్టివలసలో సీడ్ మొబైల్, ఐసిటిసి ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో హెచ్ఐవి/ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం 44 మందికి రక్త పరీక్షలు చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్‌కుమార్, లింక్ వర్కర్ జ్యోతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

గంభీరంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ ఒఎస్‌జి ఫౌండేషన్, స్నేహ మిత్ర ఆర్మీ యూత్ క్లబ్ సంయుక్తంగా న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి చైల్డ్‌రైట్స్ కమిషనర్ గొండు సీతారాం, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎస్.రేనుకయ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఒఎస్‌జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ దళాయికి ఇది 32 రక్తదాన శిబిరం. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు దినేష్, రాజేష్, చందు, సాయి, మధురిమ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మేలు

పద్మనాభంలో పౌష్టికాహార ర్యాలీ...

ప్రజాశక్తి- పద్మనాభం : పౌష్టికాహారంతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని డిఆర్‌డిఎ పథక సంచాలకులు ఎంఎస్.శోభారాణి అన్నారు. మండల కాంప్లెక్స్‌లో ఉన్న వెలుగు కార్యాలయంలో బుధవారం మండల మహిళా సమైక్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. సొంతంగా నాటు కోళ్ల పెంపకం, కిచెన్ గార్డెన్, న్యూట్రిషన్ గార్డెన్స్ సొంతంగా పెంచుకొని వాటి నుంచి వచ్చిన పంటనే ఆహారంగా తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. గ్రామాల్లో ఉన్న వివోలు వారి గ్రామ సంఘాల అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. సుస్థిర ఆదాయం వచ్చే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ రూరగాయల పంటలు వేసుకోవడానికి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ సత్యంనాయుడు, ఎపిఎం ప్రభాకర్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యువకుని సాహసంతో పట్టుబడ్డ దొంగలు

ప్రజాశక్తి- పద్మనాభం : ఓ మహిళ మెడలోంచి బంగారం తస్కరించిపోతున్న దొంగలు ఓ యువకుని సాహసంతో పట్టుబడ్డారు. పద్మనాభం నుంచి తగరపువలస వెళ్లే రోడ్డులో మహిళల మెడలోనుంచి గుర్తు తెలియని వ్యక్తులు బంగారం తస్కరించి పరారవడం పరిపాటిగా మారింది. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాలకు, బ్యాంకుల రుణాలు తీర్చేందుకు మహిళలు ఈ రోడ్డులోనే ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డులో ప్రయాణించే మహిళలు ఆటో దిగి గ్రామాలకు చేరుకునేందుకు కొంత దూరం కాలిబటన నడవాల్సిన పరిస్థితి ఉంది. దీన్ని కొంతమంది యువకులు ఆసరాగా తీసుకొని చోరీకి పాల్పడుతున్నారు. ఈ రహదారుల్లో ఒంటరిగా వస్తున్న మహిళలను గమనించి, వారి నుంచి బంగారం, నగదు దొచుకుంటున్నారు. రెండు నెలల కాలంలో ఇటువంటి ఘటనలు సుమారు మూడు జరిగాయి.

మంగళవారం మధ్యాహ్నం భీమిలి మండలం మజ్జివలస గ్రామానికి చెందిన ఒక మహిళ బ్యాంకుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ముగ్గురు యువకులు గమనించి ఆమె మెడలో ఉన్న తాడును దొంగలించి పారిపోతున్నారు. అదే సమయంలో పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ కొర్రపల్లి గ్రామానికి చెందిన బి.బంగారయ్య తన బైక్‌పై వస్తూ ఈ ఘటనను గమనించి దొంగల బైక్‌ను వెంబడించాడు. ఆ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు వద్ద అడ్డగించాడు. దొంగలు వెంటనే పద్మనాభం వైపు వాహనాన్ని లిప్పి వెళ్లిపోతున్నారు. బంగారయ్య వారి వెనకాలే వేగంగా వెళ్తున్నాడు. దీన్ని గమనించిన దొంగలు వాహన వేగాన్ని పెంచారు. దీంతో బంగారయ్య సొంత గ్రామమైన కొర్రపల్లి వద్ద ఉన్న మలుపులో వారి వాహనం అదుపుతప్పింది. దొంగలు ముగ్గురు కింద పడిపోయారు. వారి వెనకాలే వెంబడిస్తూ వస్తున్న బంగారయ్య అదే గ్రామానికి చెందిన వాడు కావడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చి వారిని పట్టుకున్నారు. దొంగలను పద్మనాభం పోలీసులకు అప్పగించారు.

ఈ రోడ్డులో పట్టపగలు ఎన్ని దొంగతనాలు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పద్మనాభం స్టేషన్లో ఉన్న పోలీసులను అడిగితే వాటిని క్రైమ్ పోలీసులు చూసుకుంటారని చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారు. క్రైమ్ పోలీసులు మండలంలో ఉన్నారా? లేరా? అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తంచేస్తున్నారు. ఎవరో పట్టుకొని అప్పగిస్తే కేసులు నమోదు అవుతున్నాయని తప్ప పోలీసులు పట్టుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ఈ రోడ్డులో పోలీసులు గస్తీలో ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.66/2023

Between:

విత్తనాల వెంకటరమణ, తండ్రి కృష్ణమూర్తి, 46 సం॥లు, హిందూ, వ్యవసాయం,
R/o. డో.నెం. 2-74, యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం,
రామచంద్రపురం **J.C.J.C.** . . . **వాది**

మరియు:

1. పెట్చెట్టి రవిప్రసాద్, తండ్రి లేటు సూర్యనారాయణ, 56 సం॥లు, హిందూ, బిజినెస్ **R/o.** డో.నెం. 39-33-30/2/1 **1st** ఫ్లోర్ నెం.**F2** లక్ష్మినిలయం అపార్టుమెంట్, వార్డునెం.39, బ్లాక్‌నెం. 33, మాధవధార, విశాఖపట్నం, విశాఖపట్నం **J.C.J.C.**
2. భూపతి సుమతి, భర్త పెట్చెట్టి రవిప్రసాద్, 56 సం॥లు, హిందూ, హౌస్‌వైఫ్, **R/o.** డో.నెం. 39-33-30/2/1 **1st** ఫ్లోర్ నెం.**F2** లక్ష్మినిలయం అపార్టుమెంట్, వార్డునెం.39, బ్లాక్‌నెం. 33, మాధవధార, విశాఖపట్నం, విశాఖపట్నం **J.C.J.C.**

.... **ప్రతివాదులు**

పై నెంబరు దావా నందు ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది 18-09-2023** వాయిదా అయివున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కముజు సూర్యనారాయణ
పిటిషనరు తరపు అడ్వకేట్,
రామచంద్రపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. సెల్: 9849379828
తేది: 11-9-23

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.219/2023 in O.S.No.66/2023

Between:

విత్తనాల వెంకటరమణ, తండ్రి కృష్ణమూర్తి, 46 సం॥లు, హిందూ, వ్యవసాయం,
R/o. డో.నెం. 2-74, యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం,
రామచంద్రపురం **J.C.J.C.**

....**పిటిషనరు / వాది**

మరియు:

1. పెట్చెట్టి రవిప్రసాద్, తండ్రి లేటు సూర్యనారాయణ, 56 సం॥లు, హిందూ, బిజినెస్ **R/o.** డో.నెం. 39-33-30/2/1 **1st** ఫ్లోర్ నెం.**F2** లక్ష్మినిలయం అపార్టుమెంట్, వార్డునెం.39, బ్లాక్‌నెం. 33, మాధవధార, విశాఖపట్నం, విశాఖపట్నం **J.C.J.C.**
2. భూపతి సుమతి, భర్త పెట్చెట్టి రవిప్రసాద్, 56 సం॥లు, హిందూ, హౌస్‌వైఫ్, **R/o.** డో.నెం. 39-33-30/2/1 **1st** ఫ్లోర్ నెం.**F2** లక్ష్మినిలయం అపార్టుమెంట్, వార్డునెం.39, బ్లాక్‌నెం. 33, మాధవధార, విశాఖపట్నం, విశాఖపట్నం **J.C.J.C.**

.... **రెస్పాండెంట్స్ / ప్రతివాదులు**

పై నెంబరు పిటిషన్ నందు రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం **ది 18-09-2023** వాయిదా అయివున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసు కోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కముజు సూర్యనారాయణ
పిటిషనరు తరపు అడ్వకేట్,
రామచంద్రపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. సెల్: 9849379828

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

ప్రజాశక్తి -ఆనందపురం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వైద్య సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం గంగునాయుడు, ఎంపిడిఒ లవరాజు ఆధ్వర్యాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ లవరాజు మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త, మెడికల్ అధికారులు, ఆశా వర్కర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే చేపట్టి, అవసరమైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్య వివరాలను సేకరించాలని చెప్పారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని ఆధారాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరినీ ఆరోగ్య శ్రీ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, హెల్త్ సూపరక్ష్మివైజర్ డి.పార్వతమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న ధ్వజస్తంభం స్వర్ణమయం

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ధ్వజస్తంభం స్వర్ణమయమైంది. ప్రముఖ వస్త్ర, ఆభరణాల వ్యాపార సంస్థ అధినేత మావూరి వెంకటరమణ స్వర్ణ తాపడానికి అయ్యే రూ.1.50 కోట్లు విరాళాన్ని అందించారు. సుమారు 1 కిలో 600 గ్రాములు బంగారంతో రాగిపై తాపడం చేయించి తీసుకొచ్చిన రేకులను బుధవారం అమర్చారు. సుమారు 51 అడుగుల ఎత్తైన ధ్వజస్తంభానికి తాపడం చేయించారు. చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ 15 రోజుల్లో బంగారు తాపడం పనులు పూర్తిచేసింది. 2.69 మైక్రాన్ మందంతో బంగారు తాపడం చేయించినట్లు సంస్థ ప్రతినిధి రామచంద్రారెడ్డి తెలిపారు. నానో టెక్నాలజీతో ఈ పనులు చేయించామని పేర్కొన్నారు. పద్మ పీఠంపైభాగంలో తూర్పు దిక్కున గరుడలవారు, పడమరకు సింహాద్రి నాథుడు, ఉత్తరానికి చక్రం, దక్షిణానికి శంఖం చిత్రాలను పొందుపరిచారు. ధ్వజస్తంభం ఏర్పాటుకు ముందు సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు, దేవాలయ ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, ఆస్థానార్చకులు డాక్టర్ టిపి.రాజగోపాల్, కార్యనిర్వాహక ఇంజినీర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆనందపురం : అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యాన బుధవారం పంపిణీ చేశారు. లోడగలవానిపాలెంలో నూతనంగా 20 మందికి పింఛన్లు మంజూరైనట్లు స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాండ్రంకి అప్పారావు, గ్రామ కార్యదర్శి అనురాధ ఎంపిటిసి రౌతు శ్యామల వెంకట్రావు, ఒకటవ వార్డు మెంబర్ అప్పలరాజు పాల్గొన్నారు.

వేములవలస సచివాలయం పరిధి బీపీ కల్లాలు, వేములవలస పంచాయతీలకు 22 కొత్త పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కోరాడ వెంకటరావు, మండల కన్వీనర్లు కోన శ్రీనివాసరావు, కోరాడ అప్పలస్వామి నాయుడు, పంచాయతీ కార్యదర్శుల నర్సింగరావు, గంగాధర్ పాల్గొన్నారు. మండలంలో 473 కొత్త పింఛన్లు మంజూరైనట్లు ఎంపిడిఒ లవరాజు తెలిపారు.

గోపాలపట్నం : జివిఎంసి 91, 92 వార్డుల పరిధిలో కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 91వ వార్డుకు సంబంధించి 73 పెన్షన్లు, 92వ వార్డుకు 99 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జి.అప్పలస్వామినాయుడు, చుక్క పైడిరాజురెడ్డి, చుక్క రమణ, ఊటపల్లి గోవిందు, దేరెడ్ల సత్యనారాయణరెడ్డి, మార్కండేయ రాజశేఖర్, బల్ల రమణ, ప్రేమ్‌కుమార్, జగదీష్, సురేష్, జొన్నాడ శ్రీనివాసరావు, భారతి, ఉష, అనురాధ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : గంభీరం పంచాయతీ బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మారికవలస గ్రామానికి చెందిన ఓలేటి దుర్గాప్రసాద్, పార్వతి దంపతులు సమకూర్చిన క్రీడా సామాగ్రిని బుధవారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యువివి.ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమన్నారు. ఆటల వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. క్రీడా సామాగ్రి అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటు కుట్రలను తిప్పికొడతాం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ స్పష్టంచేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన దీక్షలు 944వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో విశాఖ ఉక్కు కర్మాగారం ఎస్ఎంఎస్-1 విభాగ కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి అయోధ్యరామ్ మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కేవలం రూ.10 కోట్లతో 1700 టన్నుల ఆక్సిజన్ తయారవుతుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.50 కోట్లు ప్రయివేట్ వారికి చెల్లించి ఆక్సిజన్‌ను వినియోగించుకోవాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికే విశాఖ స్టీల్‌ప్లాంట్ 2700 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తోందని, విస్తరణ అవసరాల నిమిత్తం మరో 1700 టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తికి అవసరమైన ప్లాంట్ నిర్మాణం జరిగిందని తెలిపారు. దీనిని నడపలేరని చెప్పడం ప్రభుత్వ కుట్రకు నిదర్శనమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిపై పూర్తి అధికారం స్టీల్ యాజమాన్యమే కలిగి ఉండాలన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను స్టీల్ యాజమాన్యం అనుసరించడం తగదని, యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి పరంధామయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. దీక్షా శిబిరంలో ఎస్ఎంఎస్-1 ప్రతినిధులు విడివి.పూర్ణచంద్రరావు, రమణమూర్తి, ముత్యాలనాయుడు, గుమ్మడి నరేంద్ర, కార్మికులు కూర్చున్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న అయోధ్యరామ్

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

గాజువాకలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంట్రాక్టు వర్కర్లు

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ నెల 16వ తేదీన చేపట్టే సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ అధ్యక్షులు గొల్ల రాము మాట్లాడుతూ, సమ్మెకు సిద్ధమైనప్పుడు కార్మిక నాయకులకు జివిఎంసి అధికారులు మాయమాటలు చెప్పి ప్రభుత్వం దృష్టికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్నారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సానుకూల పరిస్థితి కల్పించటం లేదన్నారు. వినాయక చవితి ముందు సమ్మెకు సిద్ధమవుతున్నామని తెలిపారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.గణేష్ మాట్లాడుతూ, మినిట్స్ ఒప్పందం నెరవేరని కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. గాజువాక జోన్ కమిటీ బాధ్యులు గొలగాని అప్పారావు మాట్లాడుతూ, కార్మికుల వారసత్వ పోస్టులు కార్మికుల పిల్లలకే ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.18500 జీతం, నీటి సరఫరా, యుజిడి కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్, వేతనాలు అమలు చేయాలని, ఎంఎస్ఎఫ్ డ్రైవర్ల, మలేరియా, యుజిడి వెటర్నరీ, పార్కు కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, సిబ్బందిని పెంచాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ : సమ్మె సన్నాహాల్లో భాగంగా జివిఎంసి 30వ వార్డు పారిశుధ్య కార్మికుల సమావేశం జరిగింది. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించనందునే సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి జరిగే సమ్మెలో నీటి సరఫరా కార్మికులు కూడా పాల్గొంటున్నారన్నారు. సమావేశంలో వార్డు కమిటీ సభ్యులు కె.అనిత, జయ, నూకాలమ్మ, శశిరేఖ పాల్గొన్నారు.

పరీక్షల విభాగ బోర్డు సభ్యునిగా భాస్కరరావు

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ బోర్డు సభ్యునిగా గాజువాక ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు, జిల్లా అప్సా ప్రధాన కార్యదర్శి పాలవలస భాస్కరరావు నియమితులైనట్లు డిఇఒ ఎల్.చంద్రకళ తెలిపారు. ఈ మేరకు ఆయన్ను డిఇఒ చంద్రకళ, ఆర్‌జెడి జ్యోతికుమారి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కరరావును జిప్సా, అప్సా సభ్యులు సత్కరించి, అభినందించారు. ఆయన్ని సత్కరించిన వారిలో అప్సా జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ట్రెజరర్ శ్రీనివాస్, జిప్సా కార్యదర్శి గిరీష్ శ్రీనివాస్, మురళీసుందర్, రమేష్‌నాయుడు, రామకృష్ణ తదితరులున్నారు.

డిఇఒ ద్వారా నియామకపత్రం అందుకుంటున్న భాస్కరరావు

18వ వార్డు వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం

18వ వార్డు వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి 18వ వార్డు వైసిపి ముఖ్య నాయకులతో లాసన్స్ బే కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 18వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పుక్కళ్ల ధనలక్ష్మి, నాయకులు శంకర్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంవివి.సత్యనారాయణ మాట్లాడారు. వార్డులో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని కోరారు. ప్రతి కార్యకర్తా సైనికునిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో వాసుపల్లి ఎల్లాజీ, రమణమూర్తి, వెంకటపతిరాజు, అప్పన్న, కోడా గుర్రయ్య, జ్యోతి, ధనలక్ష్మి, జగదీష్, వీరబాబు, చంటి, ఈశ్వర రావు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవ రాట

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డులోని వాగ్దేవి స్కూల్ వీధిలో న్యూ ఫ్రెండ్స్ సంపత్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యాన వినాయకుని ఉత్సవ రాటను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 18వ తేదీన 34వ సంవత్సరం వినాయక చవితి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు బుధవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సింహాద్రిపై మినరల్ వాటర్ ప్లాంట్

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ అందించే ప్లాంట్‌ను బుధవారం సాయంత్రం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ప్రారంభించారు. దివీస్ ల్యాబ్ ఆర్థిక సహాయంతో వరాహ పుష్కరిణి వద్ద కొండజేక బస్టాండ్ వద్ద మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. అప్పన్న ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులో ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై గీతంలో సదస్సు

ప్రజాశక్తి -మధురవాడ : దేశ రక్షణ, ఆర్థిక రంగాలలో సమాచార భద్రతకు ఉపకరించే క్వాంటమ్ కంప్యూటింగ్‌పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యాన బుధవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (ఐఇఇఇ) విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సుకు కోల్‌కత్తా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరక్టర్ డాక్టర్ వికె.చౌదరి ముఖ్య అతిథిగా హాజరై వివిధ రంగాలలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రయోజనాలను వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ నిపుణులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ సి.విజయశేఖర్, విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.శిరీష, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎమ్ఎల్.ఐశ్వర్య, డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు తమను తాము నవీకరించుకోవాలి

జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి- అనకాపల్లి

విలేకరులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తమను తాము నవీకరించుకోవాలని అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కెవి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. నగరంలోని ఒక హోటల్లో బుధవారం కేంద్ర ప్రభుత్వ సంస్థ పత్రికా సమాచార బ్యూరో (పిఐబి) నిర్వహించిన విలేకరుల శిక్షణా కార్యక్రమం (వార్తా లాప్)లో ఎస్‌పి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పత్రికలు మారుతున్న సమాచార వ్యవస్థతో పాటు మారాలని, సమాచార వ్యవస్థ సమాజాన్ని మంచి మార్గం వైపు, ఆధునికతవైపు పయనింపజేస్తుందని తెలిపారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే వేగంలో నాణ్యత లోపించడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర సమాచార బ్యూరో జాయింట్ డైరెక్టర్ పి.రత్నాకర్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో అసత్య సమాచారం పుకార్ల రూపంలో వ్యాప్తి చెందకుండా నిజ నిర్ధారణ సమాచారం తమ శాఖ ద్వారా అందించబడుతుందని తెలిపారు. www.rni.in వెబ్ సైట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ వార్తలను మీడియా ద్వారా అందించడం జరుగుతుందన్నారు. వ్యాధులు, ప్రమాదాలకు గురైన పాత్రికేయులకు కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష నుండి రూ.5 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వివి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల పాత్రికేయులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, పాత్రికేయులు పి.మురళి, కాండ్రేగుల వెంకటరమణ, పిఐబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హళ్లి కేరి, పిఐబి మీడియా కమ్యూనికేషన్ అధికారి టి.హెన్రీ రాజ్, డిపిఆర్ఓ డి.సాయిబాబా, జిల్లాలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎస్‌పిని సత్కరిస్తున్న దృశ్యం

ఎంపికైన క్రీడాకారులు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని నునపర్తి శ్రీరామ బార్ బ్యాడ్మింటన్ క్లబ్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గొప్ప నరసింహనాయుడు తెలిపారు. చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం అండర్ 19 బాల్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి కాలేజీ గేమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నునపర్తిలో శిక్షణ పొందిన క్రీడాకారులు దుర్గ ప్రసాద్, నవీన్, దొరబాబు, వనజ, చిన్నారి, నవ్య జోష్నా తదితరులు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో విశాఖ జిల్లా తరపున పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను క్లబ్ చైర్మన్ ఆర్‌వివి.నగేష్, గౌరవ అధ్యక్షులు పి.శంకర్రావు, ప్రధాన కార్యదర్శి మాసవరపు అప్పారావు, కోచ్ డి.శ్రీను, డి.రమేష్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అభినందించారు.

బియ్యం బస్తాలు ఇస్తున్న ముత్యాల సతీష్

అన్న సంతర్పణకు బియ్యం వితరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి నరసింగరావుపేట కృష్ణ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించే అన్న సంతర్పణ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ బుధవారం స్థానిక ఎంవీఆర్ కార్యాలయంలో బియ్యం బస్తాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యూత్ సభ్యులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీతయ్యపేట బ్రాంచిలో మూడు సంవత్సరాల నుండి క్యాషియర్‌గా పనిచేసి, అచ్యుతాపురం మండలం దుప్పుటూరు స్టేట్ బ్యాంక్‌కు బదిలీ అయిన ఎం.శ్రీనివాస్‌కుమార్‌ను బ్యాంకు సిబ్బంది బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ శ్రీనివాస్‌కుమార్ 14 గ్రామాలకు చెందిన ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నరేంద్ర, శ్రీహరిరాజు, అప్రైజర్ బాబ్జి, చింతపాక గ్రామ సర్పంచ్ గోలజాన శ్రీను, తాత నాయుడు, వెంకటలక్ష్మి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి రోడ్లు ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని పరవాడ పాలెం గ్రామంలో త్వరలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. పరవాడ పాలెం గ్రామంలో బుధవారం మంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. గ్రామాలలో కనీస వసతుల కల్పనకు ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైసిపి మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ సభ్యులు గొంతుని శివబాబు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలు ఇస్తున్న మంత్రి అమర్‌నాథ్

జాతీయ సైన్స్ కాంగ్రెస్‌పై అవగాహన

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ, తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి : సైన్స్ పట్ల విద్యార్థుల్లో అభిరుచిని ఆసక్తిని రేకెత్తించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు జాతీయ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ తెలిపారు. స్థానిక జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ కాంగ్రెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్‌లో నిర్వహించే 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను విజయవంతం చేయాలన్నారు. ఆరోగ్యం, సంక్షేమం, పర్యావరణం, 5 ఉప అంశాలపై ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. ఆప్ కాస్ట్ జిల్లా సమన్వయకర్త పి రాజారావు మాట్లాడుతూ ప్రతి హైస్కూల్ నుంచి రెండు ప్రాజెక్టులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి ఒక ప్రాజెక్ట్ తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. వచ్చేనెల 2 లేదా మూడో వారంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రుధిర రాణి, రిసోర్స్ పర్సన్స్ వివి గిరి, బి.సుజాత, రాజగోపాల్, బిఎన్ మూర్తి, వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారు. మొట్ట మొదటి సారిగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రభుత్వ హైస్కూల్ స్థాయిలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఇస్రోకు సంబంధించిన లంచ్ పాడ్ లు, ఇస్రో మ్యూజియం, రాకెట్ ప్రయోగ కేంద్రాలు, ఇస్రో మిషన్ కంట్రోల్ సెంటర్‌లను పిల్లలు ఆసక్తిగా తిలకించారు. ఈ పర్యటన తమ జీవితంలో మరిచిపోలేని అనుభూతి కలిగించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనకు సహకరించిన జిల్లా విద్యా శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, విద్యాశాఖ ఏడీ రవిబాబుకు మార్టూరు గ్రామ సర్పంచ్ రెవెన్యూ నాయుడు, హెచ్ఎం విజయ అభినందనలు తెలియజేశారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు మారిశెట్టి శివరామకృష్ణ, నూకేష్, గోపాలకృష్ణ, మేరీ గోల్డ్ పాల్గొన్నారు.



ఇస్రో స్పేస్ మ్యూజియం వద్ద విద్యార్థులు

పోలింగ్ స్టేషన్ల పరిస్థితి తెలియజేయండి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సంబంధించి 1526 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటర్ల నమోదుకు అందిన 73,910 అభ్యర్థనలు, అభ్యంతరాలలో ఎక్కువగా పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు (వైసిపి), బి.శ్రీనివాసరావు (టిడిపి), కే హరినాథ బాబు (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎస్‌వివి రామచంద్రరావు పాల్గొన్నారు.

15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

ప్రజాశక్తి-అనకాపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ఈ నెల 15 నుండి నిర్వహించడం జరుగుతుందని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి సత్యవతి, కలెక్టర్ రవి పటాన్ శెట్టి తెలిపారు. 16 నుంచి ఏఎన్ఎంలు, సిహెచ్వోలు, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి వ్యాధుల వివరాలను యాప్‌లో అప్ లోడు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిఎస్ జవహర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబుతో కలసి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అనకాపల్లి కలెక్టరేట్ నుండి ఎంపీ, కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 నుంచి గ్రామ, మండల స్థాయిలో నిర్వహించే మెడికల్ క్యాంపులు నిర్వహణకు ఎంపిడిఓలు బాధ్యతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పిఎసిఎస్ అధ్యక్షులు, తదితరులు

రైతుల వడ్డీ భారం మాఫీ చేయాలని వినతి

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి మండలం కొక్కిరాపల్లి పిఎసిఎస్‌లో రుణమాఫీ వర్తించని రైతుల రుణాలకు వడ్డీ భారం అధికం కావడంతో రైతులెవరూ చెల్లించడానికి ముందుకు రావడం లేదని, ఆ వడ్డీని మాఫీ చేసి రైతులను, బ్యాంకును అదుకోవాలని పిఎసిఎస్ అధ్యక్షులు మళ్ల కొండబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడలోని ఆబ్కాబ్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆ సంస్థ ఎమ్‌డి డాక్టర్ ఆర్ఎస్.రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2014 నుండి వడ్డీ పెనుభారం 11.45 శాతం భారంగా మారింది, కావున వడ్డీ మాఫీ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తిమ్మరాజుపేట, చూచుకొండ, మునగపాక సొసైటీల అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు, పెంటకోట హరేరామ, కోన రామ్మోహనరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం పంచాయతీ పరిధిలోని ప్రతి వార్డులోని సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ అన్నారు. బుధవారం ఆయన వార్డు పర్యటనలో భాగంగా పెద బజారులో స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే చోడవరంలో పలు సమస్యలు పరిష్కరించామని, ఇంకా ఏమైనా ఉంటే తమకు తెలపాలని ఎమ్మెల్యే కోరారు. ఎడ్డవీధి వార్డులో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప్పల రామకృష్ణ, ఉప్పల నాగేశ్వరరావు, ఉప్పల సతీష్, మల్లిక్, శేషు, పీస్ గుప్తా, నున్న నాగేశ్వరరావు, మసాల వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

పింఛను అర్హత పత్రాలు ఇస్తున్న సర్పంచ్ సుజాత ముత్యాలు

నూతన పింఛన్ల అర్హత పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లకు సంబంధించిన అర్హత పత్రాలను గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను చేతుల మీదుగా బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకాయల సూజాత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, ఎంపిటిసి అర్జిజల్లి దేవిరవి, కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని గోపాలపురం గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన 13 పింఛన్లను బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు చేతుల మీదుగా గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మాధవ నాయుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలబడాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : దేశానికి అండగా రైతులు నిలబడుతున్నారని, వారికి అండగా సమాజం నిలబడాలని మిషన్ కర్షక దేవోభవ ప్రాజెక్ట్ జాతీయ చైర్మన్ ఆడారి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనకాపల్లిలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ జూనియర్ కాలేజీలో 47వ రోజు కర్షక దేవోభవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రైతు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. దేశానికి ఆహారాన్ని ఇస్తున్న రైతులకు సమాజంలో తగిన గౌరవం లభించాలన్నారు. రైతులకు మంచి విత్తన సదుపాయం జరగాలని, పంటకు తగిన గిట్టుబాటు ధర లభించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇతర వ్యవస్థల్లో తగిన గౌరవం లభించాలనే సంకల్పంతో ఈ ఉద్యమం మొదలు పెట్టామని చెప్పారు. అనంతరం కాలేజ్ ప్రిన్సిపల్ కోరిబిల్లి నాయుడు, జితేంద్ర, అనిత, అధ్యాపకులు, విద్యార్థులు రైతు దేవో భవ, కర్షక దేవోభవ నినాదాలు చేశారు.

లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపిన రాజు

ప్రజాశక్తి-చోడవరం : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు బుధవారం రాజమండ్రిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి తమ సంఘీభావం తెలియజేశారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకం కావాలని లోకేష్ తెలిపినట్లు రాజు చెప్పారు. కార్యక్రమంలో జివిఎంసి కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది ఎంపిపి మెయిన్ స్కూల్ ఆవరణలో అతిథి దేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కవియిత్రి మొల్ల 583వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం టివి.శేషగిరిరావు, అతిథి దేవోభవ సంస్థ ప్రతినిధి ఆరిపాక కామేశ్వరరావు మాట్లాడుతూ మొల్ల రామాయణాన్ని బాలకాండం నుంచి యుద్ధకాండం వరకు 871 పద్య గర్జలతో అతి తక్కువ సమయంలో రచించారని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల వారు మొల్ల రామాయణాన్ని విని కవిరత్న బిరుదు ఇచ్చి సువర్ణ అభిషేకం నిర్వహించారన్నారు. మొల్ల రామాయణం రాశిలో చిన్నదైనా, వాసులో ఎన్నదగినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సత్యనారాయణ, డి ధర్మారావు, ఎ.రాధిక, బంగారు లలితాంబ, జి.ఝాన్సీబాయ్, బి జయశ్రీ పాల్గొన్నారు.

మొల్ల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

చవితి మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-అనకాపల్లి

వినాయక చవితి పండుగ సందర్భంగా పందిరి/మండపాలు ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలు ఏర్పాటుకు 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు చూపించి అనుమతి పొందాలని సూచించారు. ప్రైవేట్ స్థలంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని కోరారు. మండపాల వద్ద రెసిడెన్సియల్ ఏరియాలో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. రోడ్డుపై విగ్రహాలు పెట్టకూడదని, రాకపోకలకు అంతరాయం ఉండకూడదని చెప్పారు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదని స్పష్టం చేశారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాములు/ రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఆర్జీదారుడు, కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

ఇంటర్ విద్యార్థుల గోడు పట్టని ప్రభుత్వం

పాఠ్య పుస్తకాలు సరఫరా చేయని వైనం

ప్రజాశక్తి - యలమంచిలి

జూనియర్ కళాశాలలు తెరిచి మూడు నెలలు దాటినా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గత మూడేళ్లుగా పాఠ్యపుస్తకాల సరఫరా నిలిచిపోయింది. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బాలికల జూనియర్ కాలేజీ, బిఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీ తదితర మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ మూడు కాలేజీల్లో సుమారు 1300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా ఫీజులు కట్టే ఆర్థిక స్థోమతలేని పేద విద్యార్థులు. వీరికి పాఠ్యపుస్తకాలు లేక అధ్యాపకులు చెప్పే బోధన నోట్స్‌పైనే ఆధారపడి పరీక్షలు రాస్తున్నారు. గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రపంచస్థాయి స్టాండర్డ్ విద్యనందిసాన్నామని ప్రగల్భాలకు పోయే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు కనీసం పాఠ్యపుస్తకాలు అందించలేని దీన స్థితిలో ఉండడం శోచనీయం. గత మూడేళ్లుగా ప్రభుత్వం ఉచిత పుస్తకాలు అందించకుండా విద్యార్థుల్ని గాలికి వదిలేసింది. పుస్తకాలు కొనుక్కుందామనుకుంటే పేద విద్యార్థులకు అది గగనంగా మారింది.

ఉచిత పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదు

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉచిత పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదు. సిబిఎస్ఈ సిలబస్ కోసం ఇప్పుడున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సరఫరా నిలిపివేశారు. అందుబాటులో ఉన్న కొన్ని పాత పుస్తకాలు కొందరికే ఇస్తున్నారు. అందులోని అక్షరాలు కనీసం కనిపించకుండా ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు సరఫరా లేకపోవడం మా పాలిట శాపంగా మారింది.

- యు.ధర్మ, ఇంటర్ ప్రథమ సంవత్సరం, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, యలమంచిలి

నోట్స్‌పై ఆధారపడుతున్నాం

టెక్స్ట్ బుక్స్ సరఫరా లేకపోవడం వలన ఉత్తమ స్టాండర్డ్ అందుకోలేకపోతున్నాం. అధ్యాపకులు చెప్పే నోట్స్‌లపైనే ఆధారపడి చదవాల్సి వస్తోంది. సకాలంలో పాఠ్యాంశాలు పూర్తికాక పరీక్షల్లో అత్తెసరు మార్కులతో సరిపెట్టుకోవలసి వస్తోంది. రానున్న విద్యా సంవత్సరానికైనా పాఠ్యపుస్తకాలు సమకూర్చాలి.

-సిహెచ్.మహేష్, ద్వితీయ బైపిసి, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, యలమంచిలి

రాష్ట్ర స్థాయి ఉద్యమం చేస్తాం

మూడేళ్ల క్రితం ఇంటర్ పాఠ్యపుస్తకాలు టిటిడి వారు పంపిణీ చేసేవారు. ఆ తర్వాత ఎందుకో మానేశారు. విద్యార్థుల ఫీజుల నుంచి మినహాయించుకున్న నిధుల్ని ప్రభుత్వం వాడేయడంతో ప్రింటింగ్ నిలిచిపోయిందని తెలుసుస్తోంది. పాఠ్య పుస్తకాలు లేకపోవడంతో ఇంటర్మీడియట్ పాస్ పర్సంటేజ్ కూడా తగ్గిపోతోంది. దీనిపై రాష్ట్రస్థాయి ఉద్యమానికి సన్నద్ధమౌతాం.

- బి.బాబ్జి, ఎఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు

గ్రంథాలయాలతో ఆలోచనలు విస్తృతం

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రంథాలయాలు మన ఆలోచనలను విస్తృతం చేస్తాయని భారత ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) జాయింట్ డైరక్టర్ పి.రత్నాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని బుధవారం ఆయన కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాయింట్ డైరక్టర్ డాక్టర్ జి.డి.హల్లికేరితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపద, మానసికాభివృద్ధి సొంతం చేసుకోవచ్చని తెలిపారు. విజ్ఞానం పెంపొందాలంటే చిన్నతనం నుంచి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదవాలన్నారు. గ్రంథాలయాలు నాగరికతల మధ్య వారధిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీజీ-2 కె.శివారెడ్డి, గ్రంథాలయ సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, బి.అప్పలనరసయ్య, జర్నలిస్టులు బుద్ద మోహన్, పి.మురళి, ఎం.కన్నఅప్పారావు, బండి నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-చోడవరం : వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 23 మంది విద్యార్థులను గుర్తించామని, వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తామని వైద్యులు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్.జయలక్ష్మి, పాఠశాల హెచ్ఎం రామిరెడ్డి, కమిటీ చైర్మన్ కుమారి, కెవిఎం.నాయుడు, ఉపాధ్యాయులు దేముడు నాయుడు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి- కశింకోట : ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని తీడ గ్రామ సర్పంచ్ చిరికి సత్యనారాయణ అన్నారు. తీడ గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం పోషకాహార వారోత్సవంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు స్టాళ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుచరిత, ఆదిలక్ష్మి, పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ఎఎన్ఎం రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు కె.విజయలక్ష్మి, టి విజయ్, పి జ్యోతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పాడి రైతులకు హెరిటేజ్ రుణాల పంపిణీ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని నడింపల్లి గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు బుధవారం డెయిరీ మేనేజర్ కె.శేషు చేతులమీదుగా రూ.8 లక్షల రుణాలు పంపిణీ చేశారు. గ్రామంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ యాండ్రా పైడ్రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ వెటర్నరీ డాక్టర్ మనోజ్ కుమార్, సిహెచ్ రాము, వై కృష్ణ, సన్నిబాబు, కనకరాజు, నరసింగరావు, అప్పలరాజు, వై.రాము, జి.గోవిందరాజు, ఏమో వెంకట్రావు, తులసి, శ్రీను, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో సెప్టెంబరు 10 నాటికి ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 81,992 హెక్టార్లకు 33,939 హెక్టార్లు సాగు నమోదైందని, ఖరీఫ్ గడువు ముగుస్తున్న సమయానికి సగం విస్తీర్ణం కూడా పంట నమోదు కాని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. జిల్లా సగటు వర్షపాతం 19 శాతం లోటు ఉందన్నారు. జిల్లాలోని 24 మండలాలకు గాను అనకాపల్లి, యలమంచిలి, మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం, కె.కోటపాడు, నాతవరం, నక్కపల్లి, గొలుగొండ, మాకవరపాలెం, పాయకరావుపేట, సబ్బవరం తదితర 12 మండలాల్లో తీవ్ర వర్షపాతం లోటు ఉందని తెలిపారు. వరినాట్లు వేసిన ప్రాంతాల్లో కూడా వర్షాలు లేక వరినాట్లు ఎండిపోవడం, ఆకులు బీటబారడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు రూ.20వేలు ఇవ్వాలని, 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి మండల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి - యలమంచిలి : స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యలమంచిలి కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం నుండి మూడు రోజులు పాటు మండలస్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ నియోజవర్గ కో-ఆర్డినేటర్ సిహెచ్.వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14, 17 సంవత్సరాల విభాగాల్లో బాల, బాలికలకు వేర్వేరుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం క్రీడల ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, వైస్ చైర్మన్ గప్తా, జెడ్పీటీసి సంధ్యారాము హాజరవుతారని తెలిపారు.

15, 16 తేదీల్లో...

సబ్బవరం : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక ప్రతిభ విద్యాలయంలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు గేమ్స్ కో ఆర్డినేటర్ అబ్దుల్ రెహ్మాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాల విభాగంలో బాల బాలికలు 2010 జనవరి 1 తరువాత, 17 సంవత్సరాల విభాగంలో బాల బాలికలు 2007 జనవరి 1 తరువాత పుట్టిన వారై ఉండాలని కోరారు. విద్యార్థులు తమ వయస్సుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఆయా పాఠశాల హెచ్ఎంల సంతకంతో తీసుకురావాలని, పూర్తి వివరాలకు 9502277908 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అయ్యన్నచారి కుటుంబానికి టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో గుండెపోటుతో మరణించిన మండలంలోని ఆర్.భీమవరం గ్రామానికి చెందిన ఎ.అయ్యన్న చారి కుటుంబాన్ని బుధవారం టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు తదితరులు పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మలిరెడ్డి బుజ్జి, కోట సత్యనారాయణ, గోకవాడ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అయ్యన్నచారి కుటుంబాన్ని పరామర్శిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి
గురువారం 14 సెప్టెంబర్ 2023
7

టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి -యంత్రాంగం:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు అన్యాయమని టిడిపి నేతలు విశాఖ, అనకాపల్లి జిల్లాలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.

చీడికాడ: దేశంలోనే గుర్తింపు పొందిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో ముద్ర వేసి ఆధారాలు చూపకుండా అరెస్టు చేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. మండలంలోని అప్పలరాజు పురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పి.చిన్ననాయుడు, మాజీ జెడ్పిటిసి పి.రమణమ్మ, ఎంపీటీసీలు ముత్యాల నాయుడు, గాడి నూకరత్నం, సర్పంచ్ సూరి నాయుడు, మాజీ సర్పంచ్ నాయుడు, ముసలి నాయుడు పాల్గొన్నారు

నేడు రిలే నిరాహార దీక్షలు

నక్కపల్లి:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో ఈనెల 14న గురువారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ బుధవారం తెలిపారు. మండల కేంద్రంలో ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలను మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రారంభిస్తారని తెలిపారు.

రోలుగుంట:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీడీపీ నాయకులు బత్తుల తాతయ్యబాబు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు గూసురు మల్లు నాయుడు, మండల నాయకులు పంచాడ చంద్ర, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండల కేంద్రంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ో కోన మోహన్‌రావు, బత్తుల వాసు, మంచాల నానాజీ,

విశాఖలో మహిళా కార్యకర్తను అరెస్టు చేస్తున్న పోలీసులు

బీమారశెట్టి వాసు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

యలమంచిలి : టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక మెయిన్ రోడ్డులోని టిడిపి కార్యాలయానికి ఎదురుగా ఆ పార్టీ నాయకులు బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇందులో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు, కొలకులూరి విజయబాబు, ఆడారి మంజు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని వాడచీపురుపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఇందులో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్దా నాగ జగదీష్, మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా, మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాధరావు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమునిపట్నం : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను పేరిట ఆ పార్టీ నాయకులు భీమిలి పార్టీ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బాబుతో నేను పోస్టర్లు ప్రదర్శించారు. పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారిలక్ష్మి, మాజీ కౌన్సిలర్ చిలకా నరసింగరావు, నాయకులు వానపల్లి సత్య, పాసి త్రినాథ కుమార్, జోగ సన్యాసిరావు, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

గోపాలపట్నం : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్షకు టిడిపి పిలుపునివ్వడంతో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. దీంతో గణబాబు తన నివాసం వద్దే నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరికొందరు పార్టీ నాయకులు నందవరపు సోములు, పాసర్ల ప్రసాదు, మూర్తి పట్నాయక్, కంపర ఆనంద్ తదితరులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని గోపాలపట్నం పోలీసుస్టేషన్‌కు తరలించారు.

సింహాచలం: జివిఎంసి వద్ద దీక్షకు హాజరుకాకుండా ముందస్తు చర్యలో భాగంగా సింహాచలం ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నాయకులను అరెస్టు చేసి గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పంచదార శ్రీనివాస్ తదితరులున్నారు.

గాజువాక : గాజువాక టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించి, సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కొనెరెడ్డి సత్యనారాయణ, నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు తదితరులు ఉన్నారు.

విశాఖ కలెక్టరేట్ : పార్టీ జిల్లా కార్యాలయంలో చేపట్టిన దీక్షలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ దక్షిణ ఇంచార్జ్ గండి బాబ్జీ, వలిశెట్టి తాతాజీ, కేదారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆ సమయంలో పార్టీ కార్యాలయాన్ని పోలీసులు చుట్టుముట్టగా తెలుగుదేశం నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. తమ కార్యాలయం ముందు స్టాపర్లు పెట్టి రాకపోకలను అడ్డుకోవడంపై మండిపడ్డారు. ఒకానొక దశలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు వెనక్కి తగ్గారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. మరోవైపు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 'బాబు గారికి తోడుగా.. ఒక నియంతపై పోరాటానికి మేము సైతం సిద్ధం' పేరిట జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు చేసేందుకు టిడిపి నేతలు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సహా పలువురు కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఎంవిపి.కాలనీ : జగన్ పాలనకు అంతిమ ఘడియలు దాపురించాయని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవిపి.కాలనీలోని తన నివాసం వద్ద చేపట్టిన రిలే దీక్షలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆయన వెంట ఉన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -యస్ రాయవరం:గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గొల్ల బాబురావు బుధవారం మండలంలో దార్లపూడి గ్రామంలో పాల్గొన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి ప్రదేశ్వరరావు, శ్రీపతి రాజు, ఎంపీపీ కోనా లోవలక్ష్మి, కొణతాల శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్లు ఇస్తున్న సిబ్బంది, నాయకులు

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో పి.కొత్తపల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా తొమ్మిది మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రాజు, వైసీపీ నాయకులు శ్రీను పాల్గొన్నారు.

పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పలు గ్రామా ల్లోని పాఠశాలలో బుధవారం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటపతిరాజు హాజరయ్యారు. దేవవరం తదితర గ్రామాల్లో ఉపాధ్యాయుల సభ్యత్వం నమోదు చేశారు. సంఘ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏ, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కొండలరావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీను, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, సంఘ నాయకులు వేణు, కృష్ణ, రంగబాబు, సింహాచలం, రాజేష్, సురేష్, వెంకట్రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో జంగులూరు గ్రామంలో బైక్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపు అయ్యప్ప స్వామి (36) ఎలమంచిలిలో నివాసం ఉంటున్నాడు. అతని తండ్రిని చూసేందుకు ఉప్పరపల్లి గ్రామానికి మంగళవారం సాయంత్రం వస్తుండగా జంగులూరు, వేలంపాలెం మధ్యలో ఉన్న బీఈడీ కళాశాల వద్ద బైక్ ఢీ కొనడంతో అయ్యప్ప స్వామిపై బలమైన గాయమైంది.కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. మృతుడు తండ్రి నూకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

లోవరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి-రావికమతం:మారుపాక ఆదర్శ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వానపల్లి లోవరాజు "ప్రసన్న భారతి పత్రిక"– సాహిత్య సేవ అను అంశం పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014 నుంచి 2019 వరకు సుమారు ఐదు సంవత్సరాల పాటు విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాను పొందడం జరిగిందని తెలిపారు. 2019లో త్రిపురనేని గోపీచంద్ బంగారు పథకం" కూడా లభించిందన్నారు. ఈ డాక్టరేట్‌ను ఈనెల 9న ఏ.యు స్నాతకోత్సవ సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, వైస్ చాన్సలర్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నానని తెలిపారు. మరుపాక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే.సత్య సునీల్ అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో వేమగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోజంగి రామచంద్రరావు ఉత్తమ అవార్డు పొందడం ఆనందకరమైన విషయమని పాఠశాల చైర్మన్ కరణం శంకర మణి తెలిపారు. బుధవారం వేమగిరి పాఠశాలలో ఆవరణలో అవార్డు గ్రహీత రామచంద్రరావుకు సన్మానం నిర్వహించారు. అంతరం రామ చంద్రరావు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగిన నాడే నాకు నిజమైన ఆనందమని తెలిపారు. మాజీ సర్పంచ్ పోతు రంగారావు మాట్లాడుతూ,అంకిత భావంతో పనిచేస్తే ఏ ఉపాధ్యాయుడికైనా గౌరవ సత్కారాలు లభిస్తాయని తెలిపారు. ఈ

సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గెంజి వేణు, ఉపాధ్యాయులు శేషు, లక్ష్మణ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి-కోటవురట్ల:పెండింగ్ దరఖాస్తులపై పాయకరావుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గత నెల 15 నుంచి అందిన వివిధ దరఖాస్తుల పరిష్కార వివరాలు ఆలస్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల సవరణలు, తొలగింపు, చేర్పులు తదితర వివరాల జాప్యంపై బిఎల్ఓ లను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. వాటికి గల పరిష్కార మార్గాలు వివరించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా 292 పోలింగ్ కేంద్రాలకు గాను 31 వేల దరఖాస్తులు అందాయని , కొత్త ఓట్లు దరఖాస్తులు 5వేలు, ప్రధానంగా ఫారం 7, 8వేల వరకు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. నిర్దేశించిన సమయంలో అధికారులను అప్రమత్తం చేశామని సందర్భంగా ఆమె తెలిపారు. అదేవిధంగా మండలంలో తడపర్తి, శ్రీరాంపురం పరిసర ప్రాంత గ్రామాలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, ఆర్ఐ ఉద్ధవరావు పాల్గొన్నారు.

సమీక్ష చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

క్యూలో వేచి ఉన్న రోగులు

నక్కపల్లి ఆసుపత్రికి రోగుల తాకిడి

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు తాకిడి విపరీతంగా పెరిగింది. గ్రామాల్లో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. చాలా మంది రోగులు జ్వరం, దగ్గు, రొంపతో బాధపడుతున్నారు. బుధవారం ఆసుపత్రి రోగులతో కిటకిటలాడింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్ పర్యవేక్షణలో పలువురు వైద్యులు ఆసుపత్రికి వచ్చిన రోగులు పరీక్షించి మందులను అందజేశారు. గతం కన్నా ఓపి చాలా వరకు పెరిగిందని, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నామని ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు.వర్షాలు కురుస్తుండటంతో వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఐదో షెడ్యూల్‌లోచేర్చాలి

ప్రజాశక్తి-గొలుగొండ:నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిఎస్. అజయ్‌కుమార్, బి.నాగరాజు డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న పిఎస్

బుధవారం గొలుగొండ మండలం పాతమల్లంపేట పంచాయతీ నిమ్మగడ్డ గ్రామంలో ఆదివాసీల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలన్నారు. నాన్‌షెడ్యూల్లో ఉన్న ఆదివాసీలు గిరిజన హక్కులను, కోల్పోతున్నారని, వెంటనే 5వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నువ్వా దేవుడు, కోట అర్జునరావు, ఉల్లి తలుపులు, వాడపల్లి రమణ, పల్లి రాజుబాబు, సెగ్గె దారబాబు, సెగ్గె సింహాచలం, బోనంగి బాబురావు, దవల రాజులు, 5వ షెడ్యూల్ సాధన సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవ్ వాడపల్లి, బహుజన ఐక్యవేదిక నాయకులు, పాతమల్లంపేట పంచాయతీ ఆదివాసీలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని రైతులు ఈ నెల 15వ తేదీలోపు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో ఇప్పటి వరకూ 800 హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయన్నారు. ఆయా రైతులు పంటల వివరాలను ఆర్‌బికేల్లో నమోదు చేయించుకోవాలన్నారు. ఖరీప్ వరిసాగుపై వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు రైతులు పాటించాలన్నారు. అన్ని ఆర్‌బికేల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు.

కలెక్టర్ పర్యటన నేపథ్యంలో..

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- కోటవురట్ల:ఈనెల 15న జరగనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో మండల పరిషత్ కార్యాలయం ఆవరణ అంతా గడిచిన రెండు రోజుల నుంచి అధికారులు పర్యవేక్షణలో పరిశుభ్రంగా తయారు చేస్తున్నారు. కలెక్టర్ దృష్టిలో ఎటువంటి పారిశుధ్య లోపం కనిపించకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రోడ్డుపై నీరు నిలవపై దృష్టి సారించారు. ఉన్నత అధికారులు వస్తేనే పారిశుధ్యం పట్ల దృష్టి సారిస్తారా అని పలువురు చర్చించుకుంటున్నారు.

విశాఖ పోర్టు ప్రతిష్ట పెంచిన

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు నాయకులు ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేశంలోని ప్రధాన ఓడరేవుల్లో విశాఖ పోర్టు మూడో ర్యాంకు సాధించడంలో కీలక భూమిక పోషించిన కార్మికుల సమస్యలు పరిష్కారానికి యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని విశాఖ పోర్టు ఆల్ సైడింగ్స్ అండ్ గోడౌన్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. పోర్టు పరిధిలోని ఐపిఎల్ గోడౌన్స్ కార్మికుల వార్షిక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రధాన పోర్టుల్లో విశాఖ పోర్టుకు మూడో ర్యాంకు రావడం సంతోషకరమన్నారు. దీనికి 33.14 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ చేయడం ఒక కీలకాంశంగా ఉందన్నారు. ఈ హ్యాండ్లింగ్‌లో రేయింబవళ్లు వేలాది మంది లోడింగ్, అన్ లోడింగ్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరి జీవితాలు మాత్రం దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల జీతభత్యాలను యాజమాన్యాలు పెంచడం లేదన్నారు. ఆల్ సైడింగ్స్‌లో కార్మికుల వేతన ఒప్పంద కాలం పూర్తయినా నూతన వేతన ఒప్పందం చేయడానికి ప్రైవేట్ యాజమాన్యాలు ముందుకు రావడానికి నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వీరికి తమ లాభాలు తప్ప కార్మికుల కష్టాలు పట్టడం లేదని తెలిపారు. పని ప్రదేశాల్లో కార్మికులకు భోజన, విశ్రాంతి గదులు, సైకిల్ వాహన షెడ్లను యజమానులు ఏర్పాటు చేయలేదన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. పనిచేసిన దానికి సమయానికి బిల్లులు చెల్లించడం లేదని తెలిపారు. దోమలు, పందులు నివారణ చర్యలు లేవని, ఫలితంగా కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలు సకాలంలో కార్మికుల వేతన ఒప్పందాలు చేయకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. పోర్టు యాజమాన్యం కూడా కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు జగ్గునాయుడు

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం కార్మికులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎం.జగ్గునాయుడు, అధ్యక్షులుగా పి.పైడిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వైఎస్.జాన్, ప్రధాన కార్యదర్శిగా జి.అప్పలనాయుడు, సహాయ కార్యదర్శులుగా ఎస్.సన్నిబాబు, పి.సురేష్, ఉపాధ్యక్షులుగా కె.పైడయ్య, ఎన్.నూకరాజు, కోశాధికారిగా ఎం.కాటమరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అల్లూరి పార్కు సందర్శన

ప్రజాశక్తి-గొలుగొండ:అల్లూరి స్వాతంత్ర పోరాట ప్రదేశాలను గుజరాత్ కొత్త మ్యూజియంలో ఏర్పాటు చేసేందుకు గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పార్కును పరిశోధకులు సందర్శించారు. ఈ మేరకు రంపచోడవరం, ఆనాటి గిరిజన పీడమ్మైటర్ చరిత్ర పెట్టేందుకు ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. గుజరాత్ గిరిజన పరిశోధన సంస్థ ప్రతినిధులు ముర్గి పాటిల్, మనోజ్‌పాటిల్, విపుల్ రమణి, రాహుల్ దర్వకార్, ఏపి గిరిజన సాంస్కృతిక పరిశోధన సంస్థ ప్రతినిధులు శంకర్రావు, ఎన్.సీతారామయ్య పాల్గొన్నారు.

అల్లూరి పార్కులో గుజరాత్ పరిశోధకులు

చిత్తడిగా బస్టాండ్

ప్రజాశక్తి-గొలుగొండ:చిన్నపాటి చినుకుకే గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం ఆర్టీసి బస్టాండ్ చిత్తడిగా మారుతోంది. ఇటీవల కురుస్తున్నా వాహనాలకు బస్టాండ్ ఆవరణంతా బురదమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ పరిష్కారానికి అధికారులు శాశ్వత చర్యలు తీసుకోలేదని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బురదగా ఉన్న కాంప్లెక్స్ ఆవరణ

ఉపాధ్యాయుల బకాయి జీతాలు చెల్లించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి - పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-అచ్యుతాపురం:ఉపాధ్యాయులకు బకాయి బడిన జీతాలను వెంటనే చెల్లించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆవరాజాము, జి.ధర్మవరం, మార్టూరు, దిబ్బపాలెం, ఆవ సోమవారము, తమ్మయ్య పేట, చీమలపల్లి, కొండకర్ల, హరిపాలెం, అందాలపల్లి, తిమ్మరాజుపేట, చౌడపల్లి, కొత్తూరు, ఎర్రవరం, గొప్పవరం, మల్లవరం, నరేంద్రపురం, వెదురువాడ తదితర గ్రామాలలో పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేయించారు. పలువురు ఉపాధ్యాయులు సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కల్పించాలని, బోధనకు అడ్డంకిగా ఉన్న యాప్స్‌ను రద్దు చేయాలని కోరారు. బదిలీలు జరిగే నేటికీ మూడు నెలలు కావస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఫెడరేషన్ అచ్యుతాపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.మహిమరావు, కే.మురళీకృష్ణ, గాజువాక మండలం ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, జిల్లా నాయకులు జి. ఎస్ ప్రకాష్, సీనియర్ నాయకులు వి జాషువా, ఈ. అరుణకుమారి, పి. రేఖ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపడుతున్న యుటిఎఫ్ నేతలు